క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం విజయవంతం



మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

బోనకల్: మండల కేంద్రంలోని బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. బీపీ, షుగర్, కంటికి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సదర్భంగా వైద్యాధికారి పవన్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతీ నెల బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 44క్యాంపులు నిర్వహించినట్లు తెలిపారు.అనేక మంది పేదప్రజలు దీర్ఘకాలిక వ్యాదులకు వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్‌కుమార్, కొండల్‌రావు, ఆకెన పవన్, గిరి తదితరులు పాల్గొన్నారు.

మానసిక దివ్యాంగులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న సేవాసదనం నిర్వాహకులు

మధిర: మధిర పట్టణంలోని మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల సేవాసదనంలో ఆదివారం మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. బొందిలి స్రవంతి జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు కృష్ణ చైతన్య, చంద్రకుమారి తదితరులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సేవాసదనం నిర్వాహకురాలు నల్లపు స్వర్ణలత ప్రారంభించారుమధిర. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక వికలాంగుల పట్ల ప్రతి ఒక్కరు ప్రేమ, ఆప్యాయత కలిగి ఉండాలని కోరారు. సేవాభావంతో అన్నదానం చేసిన స్రవంతి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, మేఘన, రిషిత, సాయి, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

నియామకం..



నర్సింహారావును సన్మానిస్తున్న శ్రీనివాస్

కల్లూరు: జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కల్లూరుకు చెందిన ఆళ్లకుంట వెంకట నర్సింహారావు నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ ఆదవారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ.. బీసీల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, పసుమర్తి చందర్‌రావు, పాపబత్తిని నగేష్, నల్లగట్ల కిషోర్, పెద్దబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కు చెల్లించుకున్న నాయకులు



ఎమ్మెల్యే రాగమయికి వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సత్తుపల్లి: ఎమ్మెల్యే మట్టా రాగమయి ఎమ్మెల్యేగా గెలవాలని తిరుపతి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కల్లూరు మండలం పెద్దకోరుకొండి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చ వెంకటేశ్వరరావు మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే దపంతులను కలిసి తిరుపతి లడ్డు ప్రసాదం, వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యకట్ల బాలశౌరి, వేమిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ముదిగొండ/ఏన్కూరు: పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వల్లూరి భద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరావు తెలిపారు. ముదిగొండ మండలంలోని కమలాపురం, అయ్యగారపల్లి గ్రామాలతో పాటుగా.. ఏన్కూరులోని గార్లఒడ్డులో ఆదివారం కాంగ్రెస్ నాయకులు పట్టభద్రులను కలసి తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాక వెంకటేశ్వరరెడ్డి, ఇలవల వీరారెడ్డి, మరికంటి సైదులు, నూక గోపాళ్ల, పులుసు సీతారాములు, భూక్యా లాలు, మజీద్, ధరావత్ జయరాం, వరశంకర్‌ప్రసాద్, ఈవూరి సైదులు, రమణ, హరికృష్ణ, భావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- పోలింగ్ కేంద్రాలకు సామగ్రి, సిబ్బంది
- ఓటర్ స్లిప్, గుర్తింపు కార్డు తప్పనిసరి

సత్తుపల్లి నియోజకవర్గంలో..



సత్తుపల్లిలో పోలింగ్ కేంద్రానికి చేరిన ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న ఆర్డీఓ రాజేంద్రగౌడ్

సత్తుపల్లిటౌన్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సత్తుపల్లిలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. సోమవారం జరిగే ఈ ఎన్నిక కోసం పోలింగ్ అధికారులు, సామగ్రి, పోలీస్ బందోబస్తు మధ్య ఆదివారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు చేరాయి. సత్తుపల్లిలోని ప్రభుత్వ జేవీఆర్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలుర హైస్కూల్, ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో పది పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 50 మంది పోలింగ్ సిబ్బందితో పోలింగ్ సామగ్రిని సెక్టార్ ఆఫీసర్ పర్యవేక్షణలో ప్రత్యేక బస్సులో కేంద్రానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎల్.రాజేంద్రగౌడ్, తహసీల్దార్ యోగేంద్రర్, ఆర్ఐ జాని, మున్సిపల్ సిబ్బంది శ్రీను, రవి, భాస్కర్, నర్సింహారావు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్, గుర్తింపు కార్డు తప్పనిసరి..

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్ స్లిప్‌తో పాటు కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైన కార్డును వెంట తెచ్చుకోవాలని కల్లూరు ఆర్డీఓ ఎల్.రాజేంద్ర గౌడ్ స్పష్టం చేశారు. డివిజన్‌లోని కల్లూరులో 4, తల్లాడలో 3, వేంసూరులో 2, పెనుబల్లిలో 2, సత్తుపల్లిలో 10, ఏన్కూరులో 2 చొప్పున పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇందులో 17,345 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే పోలింగ్ నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు, కూలింగ్ వాటర్ సదుపాయం కల్పించామన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్‌ఫోన్లు, పెన్నులు అనుమతించబడవని స్పష్టం చేశారు. పోలింగ్ అధికారులే ఓటు హక్కు వినియోగించుకునేందుకు పెన్నులు అందిస్తారని తెలిపారు.

కల్లూరులో 3,720 మంది ఓటర్లు..



కల్లూరులో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఉద్యోగులు

కల్లూరు: జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి బ్యాలెట్ బాక్సులు ఆదివారం పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నాయి. కల్లూరు మండలంలో పట్టభద్రుల ఓటర్లు 3,720 మంది ఉండగా, కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసారు. పోలింగ్ కేంద్రం నంబర్ 289లో 931 మంది ఓటర్లు, 290 నంబర్‌లో 930 ఓటర్లు, 291లో 928 మంది, 292లో 931 మంది ఓటర్లకు అలాట్‌మెంట్ జరిగింది. ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. ఎస్ఐ షాకీర్ ఆధ్వర్యంలో బందోబస్తు జరుగనుంది.

తల్లాడలో 2,686 ఓట్లు..



ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రానికి చేరుకుంటున్న సిబ్బంది

తల్లాడ: మండలంలో మొత్తం 2,686 పట్ట భద్రుల ఓటర్లున్నారు. తల్లాడ జెడ్పీ పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆదివారం నాడు సిబ్బంది పోలింగ్ కేంద్రానికి ఎన్నికల సామగ్రితో చేరుకున్నారు. ఎన్నికల సెక్టార్ అధికారిగా తల్లాడ తహసీల్దార్ వి.రవికుమార్ వ్యవహరిస్తున్నారు. ఆర్ఐలు బాస్కర్, శ్రీనివాస్, సిబ్బంది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

వేంసూరులో 2,286 ఓట్లు..

వేంసూరు: ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పట్లు పూర్తి చేశారు. వేంసూరు మండలంలో మొత్తం 2,286 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వేంసూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 390, 391 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

వైరా నియోజకవర్గంలో..



బ్యాలెట్ బాక్సులతో వస్తున్న పోలింగ్ సిబ్బంది

వైరా: నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గంలో మొత్తం 12 పోలింగ్ కేంద్రాలు ఉండగా 11,069 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వైరాలో నాలుగు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో పీఓ, ఏపీఓ, ఓపీఓలతో పాటుగా ఇద్దరు మైక్రో అబ్జర్వర్‌లు, నలుగుకు కానిస్టేబుళ్లు, పోలింగ్ విధులలో పాల్గొననున్నారు. ఏసీపీ ఎంఏ రెహమాన్ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలులో ఉంటున్నట్లు పేర్కొన్నారు. తహసీల్దార్ కేవీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం నుంచి బ్యాలెట్ బాక్సులు ఆయా పోలింగ్ కేంద్రాలకు చేర్చారు.



వైరాలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు



కొణిజర్లలో పోలింగ్ కేంద్రంలో ఉద్యోగులు

కొణిజర్లలో 2,438 ఓట్లు

కొణిజర్ల: ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కొణిజర్ల మండలంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో మొత్తం 2,438 మంది పట్టభద్రులు ఓటు వేయనున్నారు. ఇందుకోసం రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్‌సిబ్బంది ఆదివారం మధ్యాహ్నమే పోలింగ్ కేంద్రాలకు చేరుకుని పోలింగ్ పనులలో నిమగ్నమయ్యారు. తహసీల్దార్ తఫజల్ హుస్సేన్, ఎంపీడీఓ రోజారాణి పర్యవేక్షిస్తున్నారు.

మధిర నియోజకవర్గంలో..

పట్టభద్రుల ఓటర్లు 3,388

మధిర: మండలంలో మొత్తం పట్టభద్రుల ఓటర్లు 3,388 మంది ఉన్నారని తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 27న ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తగిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తహసీల్ లోఎన్నికలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మధిర పట్టణంలోని టీవీఎం పాఠశాలలో 3, సీపీఎస్ పాఠశాలలో 3 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు తగిన మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు.

ఎర్రుపాలెంలో 1,905 మంది..



పోలింగ్ కేంద్రానికి చేరుకున్న పోలీసులు, సిబ్బంది

ఎర్రుపాలెం: మండలంలో మొత్తం 1,905 మంది ఓటర్లు ఉండగా.. వీరిలో పురుషులు 1,271 మంది, మహిళలు 634 మంది ఉన్నారు. మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ నిర్వహణకు గానూ రెండు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. 396 పోలింగ్ బూత్‌లో మొత్తం 1,035 ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా, 397 పోలింగ్ కేంద్రంలో 870 మంది వినియోగించుకోనున్నారు. పోలింగ్ నిర్వహణకు సిబ్బంది, పోలీసులు కేంద్రానికి చేరుకున్నారు.

ముదిగొండలో 2,025 మంది..



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్సై నరేష్

ముదిగొండ: ముదిగొండ కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తహసీల్దార్ టి.కరుణాకర్‌రెడ్డి, ఎస్సై నరేష్, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామిలు పరిశీలించారు. ముదిగొండ మండలంలోని మొత్తం 2,205మంది పట్ట భద్రులు ఉన్నట్లు తెలిపారు. పది మంది పోలింగ్ సిబ్బందితో పాటు, పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ముదిగొండలో 2పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

చింతకానిలో 1994 మంది..

చింతకాని: మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ రమేష్ తెలిపారు. మండలంలో మొత్తం 1994 మంది ఓటర్లు ఓటు వినియోగించుకోనున్నారని తెలిపారు. పట్టభద్రుల ఎన్నికలకు రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఈ ఎన్నికలకు రెండు కేంద్రాల్లో 10 మంది పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధులను నిర్వర్తించనున్నట్లు తెలిపారు.

బోనకల్‌లో1,971 మంది..



బోనకల్‌లో..

బోనకల్: మండలంలోని 22 గ్రామాలకు సంబందించిన ఓటర్లు తమ ఓటును వినియోగించుకోవాలని తహసీల్దార్ పున్నం చందర్ అన్నారు. 283, 284 పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీడీఓ రాజు, ఎంపీఓ శాస్త్రి, ఆర్ఐ లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

ఘనంగా బీరప్ప కొలుపు వేడుక



లింగాలను గ్రామంలోకి ఊరేగింపుగా తీసుకొస్తున్న కురుమలు



లింగాల కోసం చెరువు వద్దకు వెళ్తున్న పెద్దమునగాల యాదవులు, కురుమలు

కొణిజర్ల: మండలంలోని పెద్దమునగాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న బీరప్ప కొలుపు వేడుక ఆదివారం కూడా ఉత్సాహంగా కొనసాగింది. యాదవులు, కురుమలు అత్యంత వైభవంగా జరుపుకునే ఈ వేడుకలో ఆదివారం ముత్యాలమ్మ బండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బీరమయ్య దేవాలయంలో బియ్యం కొలబట్టు వేడుక నిర్వహించారు. మధ్యాహ్నం స్థానిక చెరువులో బీరమయ్య లింగాలను దాచి ఉంచి గ్రామస్తులంతా కలిసి వెతికే జల్ది కార్యక్రమం నిర్వహించారు. చెరువులో దాచి పెట్టిన లింగాలను వెతికి తీయడానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం లింగాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. డప్పులు, మేళ తాళాలతో శివసత్తుల నృత్యాల మధ్య లింగాలను బీరమయ్య గుడికి తరలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కురుమ పెద్దలు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన



సదాశివునిపేటలో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

సత్తుపల్లిరూరల్: రైతులు ఆరుగాలం కష్టపడి పండించి తీరా పంట చేతికి రాకపోతే ఎంత బాధ ఉంటుందో.. రైతు ముందుగానే జాగ్రత్తతో వ్యవసాయం చేస్తే ఎక్కువ లాభాలు వస్తాయని ఏఈఓ సాయి వాసంతి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సదాశివునిపేటలో ఆమె రైతులకు అవగాహన కల్పించి.. ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు కొనేటప్పుడు లూజుగా ఉన్న సంచుల్లో విత్తనాలు కొనవద్దని, విత్తనాలు కొన్న తర్వాత రశీదు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ఖచ్చితంగా వ్యవసాయ శాఖఅధికారుల సలహాతో మంచి పంటలు వేసి అధిక లాభాలు అర్జించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ కృష్ణ, ఆళ్ల నాగయ్య, జక్కం వెంకన్న, వినుకొండ మారేష్, ఆళ్ల ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్

సత్తుపల్లిరూరల్: వర్షాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే రైతుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం సత్తుపల్లి మండలం తాళ్లమడ గ్రామంలో పార్టీ మండల కమిటీ సమావేశం ఆర్.కుమారస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో రైతుల సమస్యల పరిష్కారంపై ఇచ్చిన హామీని నేరవేర్చాలన్నారు. భూమాతగా ప్రకటించిన ధరణిలోని లోపాలను సరి చేయాలని, మండల స్థాయిలో ప్రత్యే సమావేశాలు నిర్వహించి భూ సమస్యలపై గల లోపాలను సవరించి రైతులకు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ రికార్డులలో కౌలు రైతుల పేర్లు, వాస్తవ సాగుదారుల పేర్లు నమోదు చేయడానికి రెవెన్యూ రిజిస్టర్లలో ప్రత్యేక కాలంను ఏర్పాటు చేయాలన్నారు. 2011 కౌలు చట్టాన్ని అమలు చేయాలని, సాగుదారులందరికీ ప్రభుత్వం ప్రకటించిన రూ.12,500 సబ్సిడీ ఇవ్వాలని, గత రాష్ట్ర ప్రభుత్వం 2020 సంవత్సరం నుంచి కేంద్ర పీఎం ఫసల్ భీమా నుంచి విరమించుకుందని దీంతో రైతుకలు ఎలాంటి పరిహారం రావడం లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఎం సీనియర్ నాయకులు బాల బుచ్చయ్య, పాకలపాటి జగన్నాథం, బొప్పన వెంకటేశ్వరరావు, కాకాని శ్రీనివాసరావు, ఓబిలనేని రామారావు, కొలికపోగు జగపతిరావు, పెద్ద వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రహదారి సమస్యకు పరిష్కారం



పొక్లెయినర్‌తో నీటిని తొలగిస్తున్న దృశ్యం

మధిర: మండలంలోని దెందుకూరు రైల్వే అండర్ బ్రిడ్జి కింద ఉన్న రహదారి సమస్యను ఆ గ్రామ మాజీ సర్పంచ్ కోట విజయశాంతి, సొసైటీ అధ్యక్షులు కోట వెంకటకృష్ణ పరిష్కరించారు. రైల్వే అండర్ బ్రిడ్జికి ఇరువైపులా మట్టి అడ్డుగా ఉండడంతో వర్షం నీరు బయటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో అండర్ బ్రిడ్జి కల్వర్టులో నీరు నిలిచి ఉంటుంది. దీంతో ఈ అండర్ బ్రిడ్జి నుంచి మాటూరు, మాటూరుపేట, నిధానపురం గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యంగా ఉంది. అదేవిధంగా దెందుకూరు రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ మాజీ సర్పంచ్ సొసైటీ అధ్యక్షులు ఆదివారం ప్రక్రియ ద్వారా అడ్డుగా ఉన్న మట్టిని తొలగించడంతోపాటు కందకాన్ని వెడల్పు చేసి నిలిచి ఉన్న నీటిని బయటకు పంపారు. దీంతో కొద్ది రోజులుగా ఉన్న సమస్యకు పరిష్కారం లభించింది. వారికి ఆయా ప్రాంతాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

చీరలు పంపిణీ



వైరాలో మున్సిపల్ కార్మికులకు చీరలు అందజేస్తున్న శ్రీనివాసరావు, మంజుల దంపతులు

వైరా: వైరాకు చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారి మిట్టపల్లి శ్రీనివాసరావు, మంజుల దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన సహకారంతో లయన్స్‌క్లబ్ వైరా వారు ఆదివారం మున్సిపల్ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్‌రావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సంక శ్రీనివాసరావు, మిట్టపల్లి దిలీప్, భవ్య, కిరణ్ పాల్గొన్నారు.

పరామర్శ..



బలరాంను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

తల్లాడ: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మట్టా యువసేన నాయకుడు మాగంటి బలరాంను ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పరామర్శించారు. మండలంలోని మిట్టపల్లిలో బలరాం గృహంలో పరామర్శించి.. ఓదర్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుధాకర్, నాయకులు చిత్తలూరి రమేష్, తాళ్ల జోసఫ్, పసుమర్తి చందర్‌రావు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ భిక్షపతికి..

సత్తుపల్లి: సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భిక్షపతి ఇటీవల అనారోగ్యానికి గురికావటంతో ఆదివారం ఆయనను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. కార్యక్రమంలో అప్పారావు, నరేంద్ర, అప్పారావు, రాజు, అశోక్, కృష్ణ, నర్సింహారావు, హరిబాబు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు..

కారేపల్లి: కారేపల్లిలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఆదివారం పరామర్శించారు. కారేపల్లికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పెద్దమ్మబాబు, అంబేడ్కర్ సెంటర్‌కు చెందిన ఆదెర్ల వీరయ్య, విజ్ఞాన్ కాలేజీ ప్రిన్సిపాల్ ఉపేందర్ తల్లి సీతమ్మ మృతి చెందగా వారి చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. జెడ్పీటీసీ వాంకుడోతు జగన్‌నాయక్, నాయకులు హన్మకొండ రమేష్, అడప పుల్లారావు, గౌసుద్దీన్, గడ్డం వెంకటేశ్వర్లు, డొంకెన రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా వైకుంఠధామం రహదారి



ఎర్రుపాలెం వైకుంఠదామం దారిలో ఇరువైపులా పెరిగిన కంప చెట్లు

ఎర్రుపాలెం: పేరుకే మండలకేంద్రం.. సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారు. నిత్యం ఇదే గ్రామంలో రెవెన్యూ, మండలపరిషత్ అధికారులు పర్యటిస్తుంటారు. అయినా అభివృద్ధిపై ఏమాత్రం దృష్టి సారించడం లేదనడానికి నిదర్శనంగా హిందూ వైకుంఠధామానికి(శ్మశానవాటిక) చెందిన రహదారే. మండలకేంద్రంలోని శ్మశాన వాటికకు వెళ్లడానికి ప్రజలకు చుక్కలు చూడాల్సిన దుస్థితి నెలకొంది. గ్రామంలోని జిల్లాపరిషత్ రోడ్డు నుంచి శ్రీఆంజనేయస్వామి టెంపుల్ వీధి గుండా హిందూ శ్మశాన వాటికకు చేరుకోవాల్సి వుంది. టెంపుల్ నుంచి దాదాపు 2 కిమీ మేరకు ఉన్న రహదారి అంతా ముళ్లతో గుంతలమయంగా ఉంది. ఈరోడ్డులో మృతదేహాలతో(పాడి మోసుకెళ్లేటప్పుడు) ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కుంటున్నారు. పాలకులకు, అధికారులకు పలుమార్లు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడంతో ఈ రోడ్డులో ఎలా వెళ్లాలంటూ జనం అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా శ్మశానవాటికలో కూడా దట్టమైన సర్కార్ చెట్లు ఉన్నాయి. మృతదేహాలకు కూడా చోటు లేదన్నంటుగా కంప మొలిచింది. జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకంలో నైనా ఈపనులు చేయించేందుకు వీలున్నప్పటికీ ఆదిశగా అధికారులు ఆలోచన చేయకపోవడం శోచనీయం. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి కంప చెట్లను జాతీయ ఉపాధిహామీ పథకంలో నైనా పనులు చేయించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు స్పందిస్తూ.. సమస్యను డీటీ సీఎం మల్లు భట్టి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.

ఎండీ హబీబ్‌కు ఘన నివాళి..

సత్తుపల్లి: సత్తుపల్లి సీనియర్ టైలర్ ఎండీ హబీబ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం కళాభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హబీబ్ చిత్రపటానికి టైలర్ యూనియన్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ మండల కమిటీ అధ్యక్షుడు ఎండి యాసిర్, వేదులాపురం వెంకటేశ్వరరావు, డీఎస్ చారి, పఠాన్ లాల్‌ఖాన్, ఎస్‌కె బుడే, మరికంటి సుబ్బారావు, వీరివాడ భూషణం పాల్గొన్నారు.